ప్రభాత
తెలుగు దినపత్రిక
jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 22
పేజీలు : 8
వెల : 4
మల్కాజిగిరి
గురువారం, 03-08-2023

జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్‌లో
నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు.. కథనాలు...
ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలనుకుంటున్నారా?
మీ కలాలకు పదును పెట్టండి....
విలేకర్లు కావలెను
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com
9391 544 889 call me

# అసెంబ్లీ చివరి సమావేశాలు

## కత్తులు నూరుతున్న ప్రతిపక్షాలు
## విశ్వరూపం చూపించనున్న కేసీఆర్



**హైదరాబాద్, ఆగస్టు 2, (న్యూస్ పల్స్)**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇవే చివరికి సమావేశాలు అయ్యే అవకాశం ఉండటంతో ప్రభుత్వం కీలక బిల్లులను ఆమోదించబోతోంది. ఆర్టీసీ ఉద్యోగుల్ని ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తిస్తూ నిర్ణయం తీసుకోనున్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు అవకాశం ఇవ్వకుండా శాసనసభ సమావేశాలలో వివిధ అంశాలలో ప్రతిపక్ష పార్టీలను ఎండగట్టడం కోసం బీఆర్ఎస్ సిద్ధమవుతోంది. ఇప్పటికే తెలంగాణ గవర్నర్ కు ప్రభుత్వానికి మధ్య సయోధ్య లేకపోవడంతో అనేక బిల్లులను గవర్నర్ తిప్పి పంపిన వ్యవహారంలో బిజెపిని కేంద్రంగా చేసుకొని తీవ్రస్థాయిలో విరుచుకు పడటం కోసం బీఆర్ఎస్ రెడీ అవుతోంది. అలాగే ఉచిత విద్యుత్ విషయంలో కాంగ్రెస్ తీరును కూడా కేసీఆర్ సభ ద్వారా ప్రజలకు వివరించే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర రావుపై రాష్ట్ర హైకోర్టు వేటు వేయడం, జలగం వెంకట్రావును ఎమ్మెల్యేగా పరిగణించాలంటూ తీర్పు వెలువరించింది. దీంతో గురువారం నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలకు ఈ ఇద్దరు నేతల్లో ఎవరు హాజరవుతారనే చర్చ జరుగుతోంది. తన ఎన్నిక చెల్లదంటూ వెలువరించిన తీర్పుపై స్టే కోసం వనమా తిరిగి హైకోర్టును ఆశ్రయించగా.. హైకోర్టు తోసిపుచ్చింది. దీంతో కోర్టు తీర్పును అమలు చేయక మిగతా 2 లో



## రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ప్రతిపక్ష ఇండియా కూటమి భేటి

**న్యూఢిల్లీ :**

ప్రతిపక్ష ఇండియా కూటమి (I.N.D.I.A) ఎంపీలు బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశమయ్యారు. మణిపూర్ సమస్య పరిష్కారం కోసం జోక్యం చేసుకోవాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు. జూలై 29, 30 తేదీల్లో ఆ రాష్ట్రంలో పర్యటించిన ఎంపీలు, ఇండియా కూటమి ఫ్లోర్ లీడర్స్ ఈ బృందంలో ఉన్నారు.రాష్ట్రపతిని కలిసిన అనంతరం ఈ బృందం మీడియాతో మాట్లాడింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ, తాము మణిపూర్ సమస్యను రాష్ట్రపతికి వివరించామని చెప్పారు. మణిపూర్‌లో మహిళలపై దురాగతాలు జరుగుతున్నాయని, పునరావాస కేంద్రాల్లో సరైన సదుపాయాలు లేవని చెప్పామని తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మణిపూర్‌లో పర్యటించి, శాంతిని పునరుద్ధరించేందుకు కృషి చేయాలనేదే తమ ప్రధాన డిమాండ్ అని చెప్పారు.మణిపూర్‌లో మే 3 నుంచి హింసాత్మక ఘర్షణలు జరుగుతున్నాయి. దాదాపు 160 మంది ప్రాణాలు కోల్పోగా, సుమారు 50 వేల మంది నిరాశ్రయులయ్యారు. ప్రభుత్వం వీరి కోసం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఈ సమస్యపై ప్రధాని మోదీ పార్లమెంటులో మాట్లాడాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. స్వల్ప కాలిక చర్చ జరిపేందుకు ప్రభుత్వం ముందుకొచ్చింది. ఈ చర్చకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా సమాధానం చెబుతారని చెప్పింది. కానీ ప్రతిపక్షాలు మోదీయే మాట్లాడాలని పట్టుబడుతున్నాయి. ప్రతిపక్ష సభ్యుల నినాదాల హోరుతో పార్లమెంటు వర్షాకాల సమావేశాలు తరచూ వాయిదా పడుతున్నాయి.



## ముస్లింలతో రాఖీ పండుగ.. బీజేపీ కార్యకర్తలకు మోదీ పిలుపు

**న్యూఢిల్లీ :**

రాఖీ పండుగ సందర్భంగా ముస్లింలకు చేరువ కావాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బీజేపీ ఎంపీలకు పిలుపునిచ్చారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ముస్లింల కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని, వారి అభివృద్ధి కోసం చట్టాలను తీసుకొచ్చిందని తెలిపారు. పశ్చిమ బెంగాల్, ఒడిశా, జార్ఖండ్ రాష్ట్రాల్లోని ఎన్డీయే ఎంపీలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ట్రిపుల్ తలాక్ విధానాన్ని రద్దు చేస్తూ తన ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టం వల్ల ముస్లిం మహిళలు సంతోషిస్తున్నారని, ఈ చట్టం తమకు గట్టి భద్రతను కల్పించిందని భావిస్తున్నారని తెలిపారు.ఈ సమావేశంలో పాల్గొన్న ఎంపీ ఒకరు మాట్లాడుతూ, ముస్లిం మహిళల మద్దతును కూడగట్టేందుకు రక్షా బంధన్ పండుగ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని మోదీ చెప్పారని తెలిపారు. సమాజంలోని వివిధ వర్గాల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను మోదీ, బీజేపీ నేతలు ఈ సమావేశంలో వివరించారన్నారు.

తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పాలించి దాదాపు పదేళ్లు అవుతోంది. 2014లో ఆంధ్రప్రదేశ్ విభజన, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014, 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ రెండుసార్లు అధికారలోకి వచ్చింది. ముచ్చటగా మూడసారి అధికారం చేపట్టాలని ఉవ్విళ్లూరుతోంది. మరి కొన్ని నెలల్ల తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలోనే 10 సంవత్సరాల పాటు అధికార పార్టీగా, బీఆర్ఎస్ గత దశాబ్దంలో దాని పనితీరు ఆధారంగా ఓట్లను కోరుతుందని భావిస్తున్నారు. అయితే బీఆర్ఎస్ మాత్రం 'తెలంగాణ సెంటిమెంట్‌ను" ప్రయోగించి ఓట్లు అడుగుతున్నట్లు కనిపిస్తోంది. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీల నుంచి బీఆర్ఎస్‌కు గట్టి సవాల్ ఎదురవుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.



2 లో

# మళ్లీ సెంటిమెంటే అస్త్రం

- బీఆర్ఎస్ తన తనదైన శైలిలో మళ్లీ గెలుపు జెండా
- కాంగ్రెస్.. బీజేపీ పార్టీలను ఎన్నుకుంటే తెలంగాణకు మరోసారి నష్టం
- చంద్రబాబు నాయుడు, కిరణ్ కుమార్ రెడ్డి 'శిష్యులు' రేవంత్, కిషన్ రెడ్డిలు

## బీజేపీలో చేరిన జయసుధ

**న్యూఢిల్లీ, ఆగస్టు 2, (న్యూస్ పల్స్)**

సినిమాల్లో సహజ నటిగా పేరు పొందిన ప్రముఖ సినీనటి, మాజీ ఎమ్మెల్యే జయసుధ బీజేపీకి కండువా కప్పుకున్నారు. బుధవారం (ఆగస్టు 2) ఢిల్లీ వెళ్లిన ఆమె తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి తరుణ్‌చుగ్ సమక్షంలో బీజేపీలో చేరారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తదితరులు కూడా జయసుధ వెంట ఉన్నారు. అనంతరం జయసుధ మాట్లాడారు. ప్రధాన మంత్రి మోదీ చేసిన అభివృద్ధిని చూసి బీజేపీలో చేరుతున్నానని జయసుధ అన్నారు. రాష్ట్ర బీజేపీ నేతలతో ఏడాదిగా సంప్రదింపులు జరుపుతున్నానని, మొత్తానికి నేడు బీజేపీలో చేరినట్లుగా వెల్లడించారు. తన వర్గం అయిన క్రైస్తవుల ప్రతినిధిగా తాను గళం వినిపిస్తానని జయసుధ వెల్లడించారు.జయసుధ సికింద్రాబాద్ లేదా ముషీరాబాద్ నుంచి పోటీ చేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. బీజేపీ చేరికల కమిటీ ఛైర్మన్ ఈటల రాజేందర్ ఇటీవల ఆమెతో సమావేశమై పార్టీలోకి ఆహ్వానించారు. అందుకు సుముఖత వ్యక్తం చేశారు. ఆ తర్వాత బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో భేటీ అయి చర్చించారు. ఈ క్రమంలో ఇవాళ బీజేపీలో చేరారు.సికింద్రాబాద్ చుట్టు పక్కల అత్యధికంగా క్రైస్తవులు ఉంటారు. ఆ మతం అభిమానాన్ని పొందారన్న అభిప్రాయం ఉంది. అందుకే సికింద్రాబాద్, ముషీరాబాద్ ప్రాంతాల్లో ఆమెకు మంచి ఆదరణ ఉందని భావిస్తున్నారు. గతంలో ముషీరాబాద్ నుంచి బీజేపీ తరపున సీనియర్ నేత కె. లక్ష్మణ్ పోటీ చేసేవారు.ఆయన ఇప్పుడు యూపీ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. బీజేపీ బీసీ మోర్చాకు జాతీయ అధ్యక్షులుగా ఉన్నారు. ఎన్నికల్లో పోటీ చేయడం సాధ్యం కాదు. ఆయన లేకపోతే.. ఆయనకు బదులుగా బలమైన అభ్యర్థి జయసుధ అయితేనే బాగుటుందని.. బీజేపీ వర్గాలు అంచనాకు వచ్చి ఆమెతో సంప్రదింపులు జరిపినట్లుగా తెలుస్తోంది.జయసుధ నాలుగేళ్ల క్రితం వైఎస్ఆర్ సీపీలో చేరినప్పటికీ అటు ప్రభుత్వం ఆమె సేవలను ఉపయోగించుకోలేదు. కనీసం పార్టీ నుంచి తనను ఎవరూ సంప్రదించలేదని.. ఆ పార్టీలో లేనట్లేనని గతంలో ఓ సందర్భంలో అన్నారు. సినీ పరిశ్రమ నుంచి వైఎస్ఆర్ సీపీలో చేరిన చాలా మందికి



పదవులు వచ్చాయి. థర్టీ ఇయర్ ఫృథ్వీకి పదవి ఇచ్చినా కానీ మధ్యలో బయటకు పంపేయడంతో ఆయన సైడ్ అయ్యారు. తర్వాత పోసాని కృష్ణమురళి, అలీ, జోగి నాయుడుకు కూడా పదవులు వచ్చాయి. సీనియర్ నటుడు మోహన్ బాబు, జయసుధలను మాత్రం సీఎం జగన్ పట్టించుకోలేదు. దీంతో ఇద్దరూ వైసీపీకి దూరం అయ్యారు.గతంలో జయసుధ తెలంగాణలో ఎమ్మెల్యేగా కూడా పని చేశారు. 2009లో ఆమె కాంగ్రెస్ నుంచి సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచారు. అనంతరం జయసుధ చాలా రాజకీయ పార్టీలు మారారు. తొలుత 2009 లో కాంగ్రెస్ పార్టీలో చేరి తొలుత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెసు టికెట్‌పై ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించాక.. తరవాత కొన్నాళ్ళకి టీడీపీలో చేరారు. మళ్లీ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు 2019లో వైఎస్ఆర్ సీపీలో సీఎం జగన్ సమక్షంలో చేరారు. తాజాగా బీజేపీలో చేరారు.

## హైదరాబాద్ దేశంలోనే నెంబర్ వన్

3 లో



## త్వరలో ఎల్బీ నగర్.. నాగోల్ మెట్రో లింకు

2 లో




పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్
25 డివిజన్ కార్పొరేటర్
దొంతిరి శంకర్ రెడ్డి
జన్మదిన శుభాకాంక్షలు

jayabheridaily.com
ప్రభాత జయభేరి

▶▶ మొదటిపేజీ తరువాయి

## అసెంబ్లీ చివరి సమావేశాలు

తప్పని పరిస్థితి.. మరోవైపు, కోర్టు తీర్పు ఆధారంగా తనను ఎమ్మెల్యేగా గుర్తించాలంటూ జలగం వెంకట్రావు అసెంబ్లీ కార్యదర్శిని కలిశారు. కానీ ఎలాంటి నిర్ణయంమ తీసుకోలదే. సమావేశాలకు హాజరవ్వాలంటే జలగం వెంకట్రావు ఎమ్మెల్యేగా ప్రమాణం చేయాల్సి ఉంటుంది.స్పీకర్ అలాంటి నిర్ణయం తీసుకోలేదు. ప్రమాణ స్వీకారం చేయించాలని స్పీకర్ నిర్ణయం తీసుకుంటే ఎమ్మెల్యేగా ఆయన అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావొచ్చు. ఈ విషయంపై తన నిర్ణయాన్ని స్పీకర్ పెండింగ్ లో పెడితే మాత్రం ఈసారి అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యే అవకాశం ఇద్దరిలో ఎవరికీ ఉండదని భావిస్తున్నారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. అసెంబ్లీ సమావేశాలు పారదర్శకంగా నిర్వహించి, ప్రజలకు అన్ని విషయాలను తెలియజేయాల్సిన అవసరముందని స్పీకర్ పోచారం ప్రకటించారు. గతంలో లాగానే ఈ సమావేశాలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు సహకారం అందించాలని స్పీకర్ పోచారం కోరారు. సభ్యులు అడిగిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలన్నారు. గత సమావేశాలకు సంబంధించిన ప్రశ్నలకు పెండింగ్‌లో ఉన్న జవాబులను వెంటనే పంపించాలన్నారు. సమాచారాన్ని తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ భాషలలో ముద్రించి ముందస్తుగా సభ్యులకు అందిస్తే వారు సన్నద్ధం కావడానికి ఉపయోగపడుతుందన్నారు. సమావేశాలు జరిగినన్ని రోజులు ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు అందుబాటులో ఉండాలి. ప్రతి శాఖ తరుపున ఒక నోడల్ అధికారిని నియమించాలని పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు.



## నితిన్, దిల్ రాజు పొలిటికల్ ఎంట్రీ

హైదరాబాద్, ఆగస్టు 2, (న్యూస్ పల్స్)

ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ రాష్ట్ర రాజకీయాలు ఆసక్తిగా మారుతున్నాయి. గెలుపుపై కన్నేసిన అన్ని పార్టీలు అభ్యర్థుల విషయంలో పక్కా స్కెచ్ వేసుకుంటున్నాయి. ఈ క్రమంలో ప్రధాన పార్టీలు సినీ గ్లామర్‌పై ఫోకస్ పెట్టాయి. ఇప్పటికే పలువురు సినీ తారలను బీజేపీ పార్టీ తమ టచ్‌లోకి తీసుకోగా తాజాగా బీఆర్ఎస్, కాంగ్రెస్ సైతం అదే స్ట్రాటజీతో ముందుకు సాగాలనే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో వచ్చే ఎన్నికల్లో టాలీవుడ్‌కు సంబంధించిన ఓ బడా ప్రొడ్యూసర్ వర్సెస్ హీరో మధ్య పోటీ ఖాయం అనే ప్రచారం జరుగుతోంది.ప్రస్తుతం సినీ ఇండస్ట్రీకి చెందిన పలువురికి రాజకీయాలపై ఆసక్తి పెరుగుతోంది. నిర్మాత దిల్ రాజు వర్సెస్ హీరో నితిన్ మధ్య పోటీ ఉండే అవకాశాలు ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో టాక్ నడుస్తోంది. మరోవైపు 'భీష్మ' సినిమా పంపిణీ వ్యవహారంలో నితిన్ తండ్రి సుధాకర్ రెడ్డితో దిల్ రాజుకు గొడవ జరిగింది. దీంతో వీరిద్దరి మధ్య గ్యాప్ పెరిగిందని ఫిల్మ్‌నగర్ వర్గాల సమాచారం. దీంతో వీరిద్దరు వచ్చే ఎన్నికల్లో పోటీకి సై అంటే సై అనేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో దిల్ రాజు చేసిన ప్రకటన సైతం వైరల్ అయింది. తాను రాజకీయాల్లోకి వెళ్తే ఎంపీగానో ఎమ్మెల్యేగానో ఎక్కడి నుండైనా గెలుస్తానని కామెంట్ చేశారు. దీంతో ఆయన రాజకీయాల్లోకి రావడం పక్కా అనే ప్రచారం తెరమీదకు వచ్చింది. హీరో నితిన్ ఇప్పటికే బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో ఓ సారి భేటీ అయ్యారు. ఆయన రాజకీయ ప్రవేశంపైనా పుకార్లు షికార్లు చేస్తూనే ఉన్నాయి.దిల్ రాజు, నితిన్ ఇద్దరిది నిజామాబాద్ జిల్లానే కావడంతో వీరి పోటీపై జిల్లా రాజకీయాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. హీరో నితిన్ బీజేపీ నేతలతో టచ్‌లో ఉన్నప్పటికీ ఆయన మేన మామ పీసీసీ కార్యదర్శి నగేష్‌రెడ్డి నిజామాబాద్ రూరల్ టికెట్ ఆశిస్తున్నారు. అయితే.. ఆ స్థానానికి తీవ్రమైన పోటీ ఉండటంతో ఆయన మేనల్లుడు నితిన్‌ను నిజామాబాద్ పార్లమెంట్‌కు పోటీ చేయించాలని భావిస్తున్నారట. ఇక్కడ నుండి కాంగ్రెస్ తరపున పోటీ చేసిన మధుయాష్కి పోటీ చేయని పక్షంలో ఈ స్థానంలో నితిన్ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉండే అవకాశాలు ఉన్నాయంటున్నారు. ఇక 2019 నిజామాబాద్ లోక్‌సభ స్థానానికి పోటీచేసిన కల్వకుంట్ల కవిత బీజేపీ అభ్యర్థి అర్వింద్ చేతిలో ఓటమి పాలయ్యారు. వచ్చే ఎన్నికల్లో ఆమె అసెంబ్లీకి పోటీ చేస్తారనే టాక్ వినిపిస్తోంది. ఇదే జరిగితే ఇక్కడ బీఆర్ఎస్ అభ్యర్థిగా నిర్మాత దిల్ రాజును బరిలో నిలపాలని బీఆర్ఎస్ యోచిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం వినిపిస్తోంది.

## కలకలం రేపుతున్న ఎమ్మెల్యే ఆడియో

వరంగల్, ఆగస్టు 2, (న్యూస్ పల్స్)

అధికార పార్టీ ఎమ్మెల్యేల సీటుకు ఎసరు పెట్టే కుట్రలు మొదలయ్యాయి. సొంత పార్టీకి చెందిన ఓ జిల్లా అధ్యక్షుడే.. ఎమ్మెల్యే కుర్చీకి ఎసరు పెట్టేందుకు కుట్ర చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఇందుకు సంబంధించిన ఆడియో ఇప్పుడు జనగామ జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది. జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిపై ఆయన సొంత కూతురే తీవ్ర ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో ఆయనకు టిక్కెట్టు రావడం కష్టమే అనే ప్రచారం సాగుతుంది. ఈ పంచాయితీ ఇలా ఉండగానే.. మరోవైపు ముత్తిరెడ్డికి టికెట్ దక్కకుండా చేసేందుకు సొంత పార్టీకి చెందిన నాయకులే మాస్టర్ ప్లాన్ అమలు చేస్తూ కుట్రలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారానికి ఊతమిస్తూ తాజాగా ఓ ఆడియో రికార్డ్ వైరల్ అవుతోంది. మొన్నటివరకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస రెడ్డి ఇక్కడి నుండి పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. నియోజకవర్గంలో ఆయన వర్గీయులు హడావుడి చేశారు. దాంతో ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పార్టీ అధినేతకు పిర్యాదు చేయడంతో ఆయన చల్లబడ్డారు. ఇక ముత్తిరెడ్డికి ముప్పు తప్పినట్లే అని ప్రచారం జరుగుతున్న తరుణంలో తాజాగా పల్లా రాజేశ్వర్ రెడ్డిని ఇక్కడ నుండి బరిలోకి దింపేందుకు ప్రయత్నాలు మొదలయ్యాయి.ఆ ప్రయత్నాల్లో సాక్షాత్తు టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రయత్నాలుు చేయడం ఇప్పుడు జిల్లాలో ఆసక్తికర చర్చగా మారింది. నర్మెట్ట జడ్పిటిసి సభ్యుడు శ్రీనివాస్‌తో జిల్లా అధ్యక్షుడు సంపత్ రెడ్డి చేసిన సంభాషణ ఇప్పుడు జిల్లాల హాట్ టాపిక్ గా మారింది. పోచంపల్లి శ్రీనివాస రెడ్డికి ఇస్తే ఓకే.. లేదంటే పల్లా రాజేశ్వర్ రెడ్డి కోసం అధినేతకు రెఫరెండం జారీ చేయాలని ఫోన్‌లో డిస్కస్ చేశారు. నలుగురు జెడ్పీటీసీలకు సీఎం కేసీఆర్ అపాయింట్ మెంట్ కూడా తామే ఇప్పిస్తామని అందులో డిస్కస్ చేశారు. జెడ్పీ చైర్మన్, జిల్లా అధ్యక్షుడే ఇలాంటి వ్యవహారాలు నడపడం పార్టీ శ్రేణుల్లో కూడా తీవ్ర చర్చకు దారి తీసింది. ఇదంతా ఆయన ఉద్దేశ్యపూర్వకంగా చేస్తున్నారా? లేక ఎవరైనా నడిపిస్తున్నారా? అనే చర్చ జరుగుతుంది.

# మళ్లీ సెంటిమెంటే అస్త్రం

హైదరాబాద్, ఆగస్టు 2, (న్యూస్ పల్స్)



తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పాలించి దాదాపు పదేళ్లు అవుతోంది. 2014లో ఆంధ్రప్రదేశ్ విభజన, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014, 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. ముచ్చటగా మూడసారి అధికారం చేపట్టాలని ఉవ్విళ్లూరుతోంది. మరికొన్ని నెలల్ల తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలోనే 10 సంవత్సరాల పాటు అధికార పార్టీగా, బీఆర్ఎస్ గత దశాబ్దంలో దాని పనితీరు ఆధారంగా ఓట్లను కోరుతుందని భావిస్తున్నారు. అయితే బీఆర్ఎస్ మాత్రం ''తెలంగాణ సెంటిమెంట్‌ను'' ప్రయోగించి ఓట్లు అడుగుతున్నట్లు కనిపిస్తోంది. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీల నుంచి బీఆర్ఎస్‌కు గట్టి సవాల్ ఎదురవుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అయితే బీఆర్ఎస్ తన తనదైన శైలిలో మళ్లీ గెలుపు జెండా ఎగరవేసేందుకు వ్యూహాలు రచిస్తోంది. ఏ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్, జి కిషన్ రెడ్డి నేతృత్వంలోని బీజేపీని ఎదుర్కోవడానికి బీఆర్ఎస్ ఆంధ్రా నాయకులైన ఏపీ మాజీ ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, ఎన్ కిరణ్ కుమార్ రెడ్డి పేర్లను ప్రస్తావిస్తూ "తెలంగాణ సెంటిమెంట్" ను ప్రేరేపిస్తోంది. తెలంగాణ మంత్రులు టి హరీష్‌రావు, కెటి రామారావు వంటి బీఆర్ఎస్ అగ్రనేతలు ప్రసంగించిన అన్ని సమావేశాలలో చంద్రబాబు, కిరణ్ కుమార్ రెడ్డిల పేర్లను తప్పకుండా ప్రస్తావిస్తున్నారు. రేవంత్ 'గురువు' చంద్రబాబు నాయుడు అని, కిషన్ రెడ్డి 'గురువు' కిరణ్ కుమార్ రెడ్డి అని అంటున్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ఓటర్లు ఈ పార్టీలను ఎన్నుకుంటే తెలంగాణకు మరోసారి నష్టం వాటిల్లుతుంది, ఎందుకంటే చంద్రబాబు నాయుడు, కిరణ్ కుమార్ రెడ్డి తమ 'శిష్యులు' రేవంత్, కిషన్ రెడ్డిల ద్వారా తెలంగాణను పాలిస్తారని చెబుతున్నారు. తెలంగాణా వ్యతిరేకులు అయిన చంద్రబాబు, కిరణ్ కుమార్ రెడ్డిలపై తెలంగాణ ఓటర్లు అప్రమత్తంగా ఉండాలని, తెలంగాణ మళ్లీ తమ చేతుల్లోకి వెళ్లకుండా చూడాలని హరీష్, కేటీఆర్ కోరుతున్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నాయుడు, రెడ్డిల పేర్లను ప్రస్తావిస్తూ బీఆర్ఎస్‌కు లాభాలు అందిస్తాయో లేదో చూడాలి.

**ఆర్టీసీ విలీనం.. అందులో భాగమేనా**

నాలుగు సంవత్సరాల క్రితం 48,000 మందికి పైగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగులు రాష్ట్ర రవాణా శాఖలో కార్పొరేషన్‌ను విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 5 నుండి 52 రోజుల పాటు నిరవధిక సమ్మె చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం.. ఆర్టీసీ ఉద్యోగులను, కార్మికులను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలని డిమాండ్ చేశారు. ఆ తర్వాత ఉద్యోగులపై నిప్పులు చెరిగిన కేసీఆర్ వారిని సర్వీసు నుంచి తొలగించే స్థాయికి వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేయడం అసాధ్యమని ఆయన ప్రకటించారు. "ఈ భూమి ఉన్నంత వరకు మేము అలాంటి నిర్ణయం తీసుకోము," అని అతను వారికి గట్టిగా చెప్పారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయకూడదని మంత్రివర్గం గట్టిగా నిర్ణయించిందని, ఒకసారి మంత్రివర్గం నిర్ణయం తీసుకుంటే ఎవరూ మార్చలేరని కేసీఆర్ అన్నారు. ''ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తే ఇతర కార్పొరేషన్ల ఉద్యోగుల నుంచి కూడా ఇదే డిమాండ్ వస్తుంది. ఇలా చిన్నవి, పెద్దవిగా 91 కార్పొరేషన్లు ఉన్నాయి. ఆర్టీసీని ఉదాహరణగా చూపిస్తూ వారు కూడా ఇదే డిమాండ్‌తో ముందుకు వస్తారు. మేము వాటిని తిరస్కరిస్తే, వారు కోర్టుకు వెళతారు. అదే కోర్టులు తమ తప్పులను ఎత్తి చూపుతాయి. కాబట్టి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రసక్తే లేదు'' అని ఆయన స్పష్టం చేశారు. కానీ అదే ముఖ్యమంత్రి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ కలం పోటుతో నిర్ణయం తీసుకున్నారు. కేసీఆర్ ప్రతిపాదించిన వెంటనే ఎలాంటి చర్చ లేకుండానే కేబినెట్ ఆమోదం తెలిపింది.బీఆర్ఎస్‌కు లాభం చేకూరేనా! కేసీఆర్‌పై విరుచుకుపడ్డ అదే ఉద్యోగులు ఇప్పుడు ఆయన చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్నారు. అయితే కేసీఆర్ మనసులో హఠాత్తుగా ఈ మార్పు ఎందుకు వచ్చిందని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే భారత రాష్ట్ర సమితి చీఫ్ ఆర్టీసీ ఉద్యోగులతో సహా వివిధ వర్గాల ప్రజలను విలాసపరిచే ఏ అవకాశాన్ని వదులుకోకూడదనుకుంటున్నారని, ఒక్క ఓటు కూడా పోగొట్టుకోవడం ఆయనకు ఇష్టం లేదని విశ్లేషకులు అంటున్నారు. మరోవైపు నగరంలో ఆర్టీసీకి చెందిన ఖరీదైన భూములు, ఇతర ఆస్తులపై బీఆర్ఎస్ నేతలు కన్నేసినట్లు కూడా చర్చ జరుగుతోంది. ఆర్టీసీ కార్పొరేషన్‌గా ఉన్నంత కాలం ఇలాంటి ఆస్తులను కేసీఆర్ నేరుగా ఏమీ చేసే అవకాశం ఉండదు. అది ప్రభుత్వంలో విలీనమైతే, రెండో వ్యక్తి (ప్రభుత్వం) ఆస్తులపై హక్కులను పొందుతుంది.

# అధికారం దక్కాల్సిందే

హైదరాబాద్, ఆగస్టు 2, (న్యూస్ పల్స్)



ఎలాగైనాసరే, తెలంగాణలో అధికారంలోకి రావాలి!. ఇదీ భారతీయ జనతా పార్టీ అధిష్టానం ఫిక్స్ చేసుకున్న టార్గెట్. అధికారంలోకి రావాలంటే ఏం చేయాలి!, ఎలా ముందుకెళ్లాలి!, ఏం చేస్తే అధికారం బీజేపీ చేతికొస్తుంది!. ఇలాంటి ప్రశ్నలన్నింటికీ హైకమాండ్ దగ్గర ఆన్సర్స్ ఉన్నాయ్!. క్లియర్‌కట్‌గా యాక్షన్ ప్లాన్ ఉంది.. ఇక ఆగకండి.. ముందుకుపోండి.. అంటూ అధిష్టానం తెలంగాణ నేతలకు సూచనలు చేసింది. పార్లమెంట్ ఎన్నికలకు ముందే అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో దాన్నే అడ్వాంటేజ్‌గా తీసుకుంటోంది బీజేపీ అధిష్టానం. ఆల్రెడీ యాక్షన్ ప్లాన్‌ను రూపొందించి ఇంప్లిమెంటేషన్ మొదలుపెట్టేసింది. అధికారం దక్కాలంటే ఏం చేయాలో బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తెలంగాణ బీజేపీకి క్లియర్‌గా క్లారిటీగా ఆదేశాలిచ్చేశారు.ఎనీ టాప్ లీడర్, మస్ట్ కంటెస్ట్ ఇన్ అసెంబ్లీ పోల్స్, ఇదే బీజేపీ హైకమాండ్ డిసైడ్ చేసిన యాక్షన్ ప్లాన్. కేంద్ర మంత్రి అయినాసరే, ఎంపీలు అయినాసరే లేక ఇంకెంత పెద్ద లీడర్ అయినాసరే అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగాల్సిందేనంటూ ఆర్డర్స్ పాస్ చేశారు అమిత్‌షా.. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టీబీజేపీకి హైకమాండ్ ఫిక్స్ చేసిన టార్గెట్ 75 సీట్స్. ఈ నెంబర్ సాధించాలంటే, ముఖ్యనేతలంతా అసెంబ్లీ బరిలోకి దిగాలన్నది అమిత్‌షా వ్యూహం. గెలిచే అవకాశమున్న 75 స్థానాలను గుర్తించడంతోపాటు కనీసం 25 నుంచి 35మంది మెయిన్స్ లీడర్స్‌ను ఐటెండిఫై చేయాలని ఆదేశించారు షా.టార్గెట్ ఫిక్స్ చేయడంతోపాటు రాజకీయం ఎలా చేయాలో! ప్రజలను ఎలా అప్రోచ్ కావాలో కూడా క్లియర్‌కట్‌గా డైరెక్షన్స్ ఇచ్చారు అమిత్‌షా. బీజేపీ సంప్రదాయ రాజకీయాన్ని పక్కన పెట్టాలని సూచించారు. కొత్త తరహా రాజకీయంతో ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు షా. ఆపరేషన్స్.. డైరెక్షన్స్ తోపాటు.. అమిత్ షా వార్నింగ్ కూడా ఇచ్చినట్లు తెలుస్తోంది. తెలంగాణ బీజేపీ ఆపరేషన్స్ అన్నీ ఇకపై ఢిల్లీ నుంచే జరిగేలా తెలంగాణ బీజేపీ వార్ రూమ్ ఏర్పాటు చేశారు. పార్టీ లైన్ దాటితే ఇకపై ఢిల్లీ నుంచి డైరెక్ట్ వార్నింగ్‌లు ఉంటాయని.. వివాదాస్పద వ్యాఖ్యలు చేయొద్దంటూ నేతలకు హెచ్చరికలు జారీ చేవారు. తక్కువగా మాట్లాడాలని... ఎక్కువగా పని చేయాలని సూచనలు చేసినట్లు సమాచారం.

# త్వరలో ఎల్బీ నగర్.. నాగోల్ మెట్రో లింకు



హైదరాబాద్, ఆగస్టు 2, (న్యూస్ పల్స్)

హైదరాబాద్ నగర వాసులకు మంత్రి కేటీఆర్ శుభవార్త వినిపించారు. మెట్రో విషయంలో త్వరలోనే ఎల్బీ నగర్ నుంచి నాగోల్ మధ్య దూరాన్ని మెట్రోతో లింకు చేస్తామని వెల్లడించారు. ఓఆర్ఆర్ చుట్టూ 159 కి.మీ. మెట్రో రూట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. భూసేకరణ లేకుండా, అతి తక్కువ ఖర్చుతో దీన్ని ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు. హైదరాబాద్ లో మొత్తం 314 కిలో మీటర్ల మెట్రో మార్గం అందుబాటులోకి తెస్తామని మంత్రి కేటీఆర్ వెల్లడించారు. ఎల్బీ నగర్ నియోజకవర్గంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. జీవో నెం.118 కింద రెగ్యులరైజ్ చేసిన పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం కచ్చితంగా అధికారంలోకి వస్తుందని.. పనిచేసే ప్రభుత్వాన్ని, పనికొచ్చే ప్రభుత్వాన్ని ప్రజలు వదులుకోరని మంత్రి అన్నారు. ప్రజలు మళ్లీ గెలిపించుకుంటారనే విశ్వాసం ఉందని అన్నారు. ఆ నమ్మకం వల్లే 415 కిలో మీటర్ల మేర మెట్రో నిర్మాణానికి ప్రణాళికలు చేశామని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ వచ్చే 50 నుంచి 100 ఏళ్లలో ఎంతగా అభివృద్ధి చెందినా సరే ఇబ్బందులు తలెత్తకుండా మెట్రో రైలు నిర్మాణం చేపడుతున్నట్టుగా మంత్రి కేటీఆర్ వివరించారు. ఇప్పుడు అందుబాటులో ఉన్న 70 కిలో మీటర్ల మెట్రో రైలు మార్గం, నిర్మాణ దశలో ఉన్న ఎయిర్ పోర్టు మెట్రో 31 కిలో మీటర్లు కాకుండా, ఇంకో 314 కిలోమీటర్ల మెట్రోకు సీఎం కేసీఆర్ అనుమతి ఇచ్చారని అన్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా ఎల్బీ నగర్ నియోజక వర్గంలోని నాగోల్ నుంచి ఎల్బీ నగర్ మార్గాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. ఎల్బీ నగర్ నుంచి హయత్ నగర్ మీదుగా ఓఆర్ఆర్ వరకూ మెట్రోను తీసుకెళ్తున్నామని వివరించారు.అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు నెలల పాటు రాజకీయాలు చేస్తే చాలని, మిగతా నాలుగున్నర ఏళ్లు అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు ఏం చేయాలనే దానిపైనే దృష్టి పెడితే బావుంటుందని అన్నారు.

**మళ్లీ మనదే అధికారం**

మరికొద్ది నెలల్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్నాయి. ఇందుకోసం అధికార పార్టీ బీఆర్ఎస్, ప్రతిపక్ష పార్టీలు తమ వ్యూహాలను రచిస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్రప్రభుత్వం వీఆర్ఏలను రెగ్యులరైజ్ చేయడం, తాజాగా ఆర్టీసీని ప్రభుత్వంలోకి విలీనం చేయాలని నిర్ణయం తీసుకోవడం లాంటివి చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు విపక్ష పార్టీలు సైతం సీఎం కేసీఆర్‌ను గద్దె దించాలనే లక్ష్యంతోనే తమదైన శైలిలో విమర్శలు చేస్తూనే ఉన్నారు. ఇక తొందర్లోనే ఒకరినొకరు విమర్శలు, ప్రతివిమర్శలు చేసుకునే సందర్భాలు విపరీతంగా పెరుగుతాయి. ఇదిలా ఉండగా పురపాలక, ఐటీ శాఖ మంత్రి తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు వదులుకోరని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టబోతున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్ హస్తినాపురంలోని లబ్ధిదారులకు మంత్రి కేటీఆర్ భూ క్రమబద్ధీకరణ పత్రాలు పంపిణీ చేశారు. అలాగే నగరంలోని లక్ష డబుల్ బెడ్ రూం ఇళ్లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఆగస్టు 15 నుంచి అక్టోబర్ నాటికి నియోజకవర్గానికి నాలుగు వేల రెండు పడగ గదుల ఇళ్లను పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. గృహలక్ష్మీ పథకం కింద ప్రతి నియోజకవర్గంలో కూడా దాదాపు మూడు వేల కుటుంబాలకు.. 3 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తామని చెప్పారు. పక్కా ఇళ్ల విషయంలో కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను ఆయన ఖండించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వయసుకు గౌరవం ఇవ్వకుండా.. నోటికొచ్చినట్లు అడ్డంగా మాట్లాడే పార్టీలకు బుద్ధి చెప్పాలని కోరారు.



## గురుగ్రాం హింసాకాండ ఢిల్లీలో హైఅలర్ట్

న్యూఢిల్లీ ఆగష్టు 2

హరియాణాలోని నుహ్‌లో వీహెచ్‌పీ ప్రదర్శన సందర్భంగా చెలరేగిన మత ఘర్షణలకు సంబంధించి పోలీసులు 116 మందిని అరెస్ట్ చేశారు. ఈ ఘటనలపై మంగళవారం ఏకంగా 41 ఎఫ్‌ఐఆర్‌లను నమోదు చేశారు. హరియాణ అల్లర్లలో ఇమాం సహా ఇద్దరు హోంగార్డులు, ఇద్దరు పౌరులు సహా మొత్తం ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు.మరోవైపు గురుగ్రాంలో మంగళవారం రాత్రి అల్లర్లు చెలరేగడంతో ఢిల్లీ సహా జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్) అప్రమత్తమైంది. గురుగ్రాంలోని సోహ్నా సబ్‌డివిజన్‌లో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలకు బుధవారం సెలవు ప్రకటించారు. అలజడి నెలకొనకుండా భారీ సంఖ్యలో ఆయా ప్రాంతాల్లో పోలీసు బలగాలను మోహరించారు.నుహ్ ఘర్షణలకు వ్యతిరేకంగా ఢిల్లీలోని నిర్మాణ్ విహార్ మెట్రో స్టేషన్ వద్ద నిరసనలకు వీహెచ్‌పీ పిలుపు ఇవ్వడంతో భద్రతను కట్టుదిట్టం చేశారు. హరియాణ హింసాకాండకు వ్యతిరేకంగా మనేసర్‌లోని బిసందాస్ మందిర్‌లో బుధవారం సాయంత్రం మహాపంచాయత్‌కు వీహెచ్‌పీ, భజరంగ్ దళ్ పిలుపు ఇచ్చాయి. నోయిడాలో భారీ ప్రదర్శన చేపట్టేందుకు హిందూ సంస్థలు సన్నద్ధమయ్యాయి, నోయిడా స్టేడియం నుంచి ప్రారంభమయ్యే నిరసన ప్రదర్శన రజనిగంధ చౌక్ వద్ద ముగుస్తుందని వీహెచ్‌పీ ప్రచార కమిటీ చీఫ్ రాహుల్ దూబే వెల్లడించారు.




## హబ్సిగూడలో భారీ అగ్నిప్రమాదం

హైదరాబాద్ ఆగష్టు 2

హబ్సిగూడలోని ఓ భవనంలో జరిగిన అగ్నిప్రమాదం స్థానికులను బెంబేలెత్తిస్తోంది. అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పినప్పటికీ ఇంకా దట్టంగా పొగలు వస్తుండటంతో భయాందోళనలకు గురవుతున్నారు.హబ్సిగూడలోని రెండో అంతస్తులోని ఓ హోటల్‌లో బుధవారం ఉదయం మంటలు చెలరేగాయి. ఈ మంటలు కాస్త మొదటి అంతస్తులోని అన్‌లిమిటెడ్ షోరూంలోకి కూడా వ్యాపించాయి. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది.. హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు. ముందుగా మూడు ఫైర్ ఇంజిన్లతో మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. కానీ మంటలు అదుపులోకి రాలేదు. దీంతో 10 ఫైర్ ఇంజిన్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.అగ్ని ప్రమాదం జరిగిన భవనం పక్కనే పెట్రోలు బంక్ ఉండటంతో ముందు జాగ్రత్తగా పోలీసులు దాన్ని మూసేయించారు. అయితే మంటలు ఆర్పినప్పటికీ.. ఆ భవనంలో నుంచి దట్టంగా పొగలు వ్యాపిస్తున్నాయి. దీంతో ఉప్పల్ - సికింద్రాబాద్ మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. అగ్నిప్రమాదం జరిగిన దుకాణాల నుంచి జీహెచ్ఎంసీ అద్దాలు తొలగిస్తున్నారు.


# హైదరాబాద్ దేశంలోనే నెంబర్ వన్

- మెట్రో విస్తరణతో ప్రజలకు మేలు
- ఆర్టీసీ విలీనం చారిత్రాత్మక నిర్ణయం
- 1,500 మంది మహిళలకు కుట్టు మిషన్లు.. కల్యాణలక్ష్మి .. సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
- ఎంపీ రేవంత్ రెడ్డికి ప్రజల సమస్యలు పట్టవు
- పీర్జాదిగూడలో కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి

మేడిపల్లి / ప్రభుత్వ పీఠం / ఆగస్టు 02 : తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహా నగరం దేశంలోనే నెంబర్ సిటీ అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ప్రజా రవాణను మెరుగుపర్చాలనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం మెట్రో విస్తరణకు శ్రీకారం చుట్టిందన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో పాటు ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చేందుకు సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకోవడం దేశంలో ఒక చారిత్మాత్మక నిర్ణయం అన్నారు. నేషనల్ ఇన్స్టూట్ ఆఫ్ కనస్ట్రక్షన్ సౌజన్యంతో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 20వ డివిజన్ ఇందిరానగర్ లో మహిళలకు కుట్టు మిషన్లను మేయర్ జక్క వెంకట్ రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో 26 కల్యాణలక్ష్మి/ షాదీ ముబారక్ , సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన మల్లారెడ్డి అనంతరం మెట్రో విస్తరణ, టి ఎస్ ఆర్ టి సి ని ప్రభుత్వం లో విలీనం నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ.. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ముందు సీఎం కేసీఆర్ చిత్రాపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ నలుదిక్కులా అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. సుమారు రూ.69వేల కోట్ల నిధులతో మెట్రోను విస్తరించి ప్రజా రవాణాను మరింత మెరుగుపర్చేందుకు సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకోవడం హర్షనీయం అన్నారు. దీంతో ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు ప్రజలు సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోవడం జరుగుతుందన్నారు. హైదరాబాద్ ఈస్ట్ ప్రాంతంలో ఉప్పల్ నుంచి బీబీ నగర్ వరకు మెట్రోను విస్తరించడం వలన ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని మంత్రి ఆకాంక్షించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం వలన వేల మంది ఆర్టీసీ కార్మికులకు మేలు జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ గొప్ప మానవతవాది అని మంత్రి మల్లారెడ్డి కొనియాడారు. మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని పీర్జాదిగూడతో పాటు బోడుప్పల్ కార్పోరేషన్‌లలో, పోచారం మున్సిపాలిటీలలో సుమారు 1500 మంది మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. లేబర్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి కుట్టు మిషన్‌పై శిక్షణ అందించడంతో పాటు ఉచితంగా కుట్టు మిషన్‌ను అందించడం జరుగుతుందన్నారు. దేశంలో మరెక్కడా జరగని విధంగా హైదరాబాద్ మహా నగరం అభివృద్ధి చెందుతుందన్నారు. శాంతి భద్రతల పర్యవేక్షణ కోసం కమాండ్ కంట్రోల్ సెంటర్, ప్రజా రవాణాను మెరుగుపర్చేందుకు మెట్రో విస్తరణ, అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ తెలంగాణ దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. ఫర్ క్యాపిటాలోను తెలంగాణ దేశంలోనే ముందుందన్నారు. కేంద్ర ప్రభుత్వం వరంగల్ హైవేపై నిర్మిస్తున్న కారిడార్ పనులు ఐదేండ్లు అయినా 50శాతం కూడా పూర్తి కాలేదన్నారు. స్థానిక ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డి ఏనాడు కూడా ఉప్పల్, నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ గురించి మాట్లాడలేదన్నారు. కానీ ఇటీవల చూసేందుకు వచ్చాడని ఎద్దేవ చేశారు.

కానీ తనతో పాటు మేయర్ వెంకట్ రెడ్డి సీఎం కేసీఆర్ ను కలిసి ఈ రోడ్డు దుస్థితిని వివరించామని, వెంటనే స్పందించిన సీఎం కేసీఆర్ రాష్ట్ర ఆర్ అండ్ బీ డిపార్ట్‌మెంట్ నిధులతో రోడ్డు వేయాలని అధికారులను ఆదేశించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ గ్రంథాలయ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ ఇస్లావత్ నమ్మ, కార్పోరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## శ్రీ సాయి రెసిడెన్సి నూతన కార్యవర్గం ఎన్నిక

**నూతన కార్యవర్గంను సన్మానించిన ఫెడరేషన్ చైర్మన్ రాపోలు రాములు**



**మేడిపల్లి / ప్రభుత్వ పీఠం/ ఆగస్టు 2 :**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ సాయి రెసిడెన్సి కాలనీ, మూడవ డివిజన్లో వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గంను ఎన్నుకోవడం జరిగింది, శ్రీ సాయి రెసిడెన్సి కాలనీ అధ్యక్షులుగా శ్రీనివాస్ గుప్తా, గౌరవ అధ్యక్షులు మంద రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు పంతం అజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి మందాల మల్లారెడ్డి, కోశాధికారి మొగిలి శ్రీనివాస్ రెడ్డి, సహాయ కార్యదర్శి పీసరి నరేందర్ రెడ్డి, కార్యనిర్వాహణ కార్యదర్శి కరంకొండ సతీష్ ఎన్నుకోవడం జరిగింది, కాలనీలో మొత్తం ఓట్ల సంఖ్య 104, ఓట్లు పోలైనవి 97, అందులో శ్రీనివాస్ గుప్తా కి 69, ప్రత్యర్థి సోమిరెడ్డికి 28 ఓట్లు వచ్చాయి, అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ.... కాలనీవాసులందరికీ ధన్యవాదాలు, కాలనీ వాసుల మన్నలను పొందడంలో అదృష్టంగా భావిస్తున్నాను, కాలనీ వాసులకు చేదోడు వాదోడుగా ఉంటానని తెలిపారు. కాలనీ అసోసియేషన్ సభ్యులు, నరసింహ యాదవ్, తిరుపతిరెడ్డి, నాగరత్నం చారి, దేవేందర్, సాయి, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, విష్ణు ఆనంద్. నూతన కార్యవర్గమును ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఫెడరేషన్ చైర్మన్ రాపోలు రాములు... వారి కార్యాలయం వద్ద ఘనంగా సన్మానించి వారికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు, నాయకులు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని ప్రజల క్షేమమే మన క్షేమమని కాలనీ సంక్షేమమని, ప్రజలకు అందుబాటులో ఉండాలని, నాయకులు కాలనీ ప్రజలతోపాటు ప్రత్యర్థులను కూడా వారి సలహాలను ఆలోచనలను మంచి చెడులు,చూడాలని తెలియజేశారు. ఇప్పుడు ఎన్నికైన నాయకులు యువ నాయకులని మీరు ముందు తరాలకు ఆదర్శవంతులుగా ఉండాలని, కాలనీ ప్రజల మన్ననలు పొందాలని అభివృద్ధిలో కాలనీ సంక్షేమంలో ముందుండాలని పలువురు కోరుకున్నారు.

## సామాన్యుడికి ఒక న్యాయం.. ప్రజాప్రతినిధులకు ఒక న్యాయమా..?

**కేటీఆర్ మాటలకు విలువ ఇవ్వని పార్టీ నేతలు..**

**ఫ్లెక్సీలతో ప్రయాణికులకు ఇబ్బంది.. ధ్వజమెత్తిన కార్పొరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్**

మేడిపల్లి/ ప్రభుత్వ పీఠం/ఆగస్టు 02 : బోడుప్పల్ కార్పొరేషన్ లో బోనాల పండుగను పురస్కరించుకుని వివిధ పార్టీలు పోటాపోటీగా ఫ్లెక్సీల జాతర జోరుగా సాగుతోంది. తెలంగాణ రాష్ట్రములో ఎక్కడైనా ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే జరిమానాలు వేసి వారిపై కేసులు నమోదు చేయండి అని స్వయానా మున్సిపల్ శాఖ మంత్రి చెప్పినా కేటీఆర్ మాటలకు విలువ ఇవ్వని అధికార పార్టీ నేతలు.. ఫ్లెక్సీలు లేనిదే కార్యక్రమాలు నిర్వహించడం లేదన్నారు. ప్రజాప్రతినిధిగా ప్రభుత్వ వ్యతిరేక పనులు చేయడం మానుకుంటే మంచిదని ప్రజలు చిస్తున్నారు. మున్సిపల్ కార్యాలయం ముందు నుండి దారి పొడుగునా ఫ్లెక్సీలు ఉన్న కమిషనర్ వాటిని చూస్తూ కూడా తొలగించకుండా మౌనంగా ఉండటం పై అసలు కమిషనర్ డ్యూటీ చేస్తున్నారా నిద్రపోతున్నారా... అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.వెంటనే ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వారిపై జరిమానా విధించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.







**కమిషనర్ సార్.. ఫ్లెక్సిలు కనపడటం లేదా....!**

కార్పొరేషన్ పరిధిలో భారీ వర్షాలతో ప్రజలు అవస్థలు పడుతుంటే ఇబ్బందులు తొలగించవలసిన ప్రజాప్రతినిధులు ఫ్లెక్సీలు ఏర్పాటులలో మునగడం హాస్యాస్పదంగా ఉందని బీఆర్ఎస్ కార్పొరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్ ధ్వజమెత్తారు.బోడుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో కార్పొరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్ ప్రధాన రహదారులపై పెట్టిన ఫ్లెక్సీలు తొలగించాలని కమిషనర్ వేణుగోపాల రెడ్డి కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో భారీ వర్షాలతో కార్పొరేషన్ పరిధిలోని కాలనీలు నీట మునిగి ఉన్నాయన్నారు. ప్రదాన రహదారులన్ని పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడి మృత్యు పాశంగా మారాయన్నారు.దీనికి తోడుగా రోడ్లపై విచ్చలవిడిగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో అవి గాలి వానకు వాహనదారులపై పడి ప్రమాద బారిన పడుతున్నారని తెలిపారు. వెంటనే ఫ్లెక్సీలను తొలగించి ప్రజలను ప్రమాద భారీ నుండి రక్షించలన్నారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి



**జయభేరి, మేడిపల్లి :**

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ టీయూడబ్ల్యూజేఐజేయు ఆధ్వర్యంలో బుధవారం యూనియన్ నాయకులు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి ని ఘటకేసర్ కార్యాలయంలో కలిసి జిల్లా జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యకు పరిష్కారం చూపాలని వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ--- వీలైనంత త్వరగా ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు తన వంతు కృషి చేస్తానని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మన యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మోతే వెంకట్ రెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డమిది బాల్ రాజు గౌడ్, డి.వెంకట్ రాం రెడ్డి, మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కల్మూరి ఎల్లయ్య, చిర్ర శ్రీధర్ రెడ్డి, కోశాధికారి ఎన్.రాములు యాదవ్, క్లబ్ సభ్యులు డి.నర్సయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## రెండు సంవత్సరాల నుంచి నోచుకోని రోడ్డు నిర్మాణం

**జయభేరి, మేడిపల్లి :**

మేడిపల్లి సిపిఐ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగినది. రచ్చ కిషన్ మాట్లాడుతూ--- బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో 20 డివిజన్, శ్రీనివాస్ నగర్ కాలనీ, రోడ్ నెం 7 లో మేయర్ ఇంటి పక్కన గత రెండు సంవత్సరాలు క్రితం రోడ్డు మధ్య నుంచి తవ్వి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం పనులు చేయడం జరిగినది. రెండు సంవత్సరాల నుంచి ఇప్పటివరకు రోడ్డును నిర్మాణం చేయించకుండా వదిలివేయడం జరిగినది. అనేకసార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగినది. అయినా ఇప్పటివరకు కూడ నిర్మాణం పనులు చేయడం లేదు. దీనివలన రోజు వాహనదారులకు ఇబ్బందులు గురి అవుతున్నారు. రోడ్డు మధ్యలో వాటర్ నిలవడంతో పందులు చేరడంతో దోమలు, మురికి వాసన రావడంతో చుట్టుపక్కల వారు ఇబ్బందులకు గురి అవుతున్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి ఈ రోడ్డు నిర్మాణం చేయవలసిందిగా మిమ్మల్ని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఇందిరా నగర్ కాలనీ శాఖ కార్యదర్శి మాచర్ల కనకయ్య తదితరులు పాల్గొనడం జరిగినది.



## మహిళలకు కుట్టు మిషన్ లు పంపిణీ

**మేడిపల్లి /ఆగస్టు 2 :**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి వారి పర్యటనలో భాగంగా ప్రభుత్వం ద్వారా కళ్యాణ లక్ష్మీ/శాది ముబారక్ పథకం కింద పేదింటి ఆడపడుచులకు మంజూరు అయిన 22 చెక్కులు (1,00,116/) కార్మిక విభాగం ద్వారా లేబర్ లైసెన్స్ కలిగిన కుటుంబాల మహిళలకు 90 కుట్టు మిషన్ లను త్రిబుల్ ఎస్ గార్డెన్స్ యందు మేయర్ సామల బుచ్చిరెడ్డి తో కలిసి పంపిణీ చేశారు అనంతరం నగర పాలక సంస్థ కొరకు నూతనంగా కొనుగోలు చేసిన 5 ట్రాక్టర్ లను ప్రారంభించినారు తదుపరి అంబేద్కర్ నగర్ యందు నిర్మించిన కొత్త బస్తీ దవాఖన ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవిగౌడ్ , బి ఆర్ ఎస్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి, డి ఎం హెచ్ ఓ శ్రీనివాస్, లేబర్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ రాజిరెడ్డి, కార్పొరేటర్లు, కో అప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, యువజన విభాగం, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## బస్తీ దవాఖాన ప్రారంభించిన మంత్రి

**మేడిపల్లి / ఆగస్టు 2 :**

ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు.బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్ అంబేద్కర్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖాన ను మంత్రి చామకూర మల్లారెడ్డి, నగర మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్, స్థానిక కార్పొరేటర్ బొమ్మక్ కళ్యాణ్ కుమార్ తో కలిసి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు చేరువలో బస్తీ దవాఖానలు నిర్మించి నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. రోగాలను ప్రారంభంలోనే గుర్తించి చికిత్స అందించగలిగితే అవి ప్రాణాంతకం కాకుండా అడ్డుకోవడం సాధ్యమన్నారు. అలాగే ఆరోగ్యంపై పేదలకు సరైన అవగాహన కల్పించి రోగాల బారి నుంచి రక్షణ పొందడంలో బస్తీ దవాఖానలు తోడ్పడుతాయన్నారు.

స్థానిక కార్పొరేటర్ బొమ్మక్ కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ... పేద ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి డబ్బులను వృధా చేసుకోవద్దని ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిల్లోనే మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. బస్తీ దవాఖానాల్లో అవుట్ పేషెంట్సేవలు అందించడం పాటు బీపీ,షుగర్‌తో సహా 57 రకాల వైద్య పరీక్షలను చేస్తున్నారని తెలిపారు.అదేవిధంగా దవాఖానలో 150 రకాల మందులను ఉచితంగా అందిస్తారని ఆయన పేర్కొన్నారు.స్వల్పంగా అనారోగ్యం బారిన పడిన వారికి తక్షణ వైద్య చికిత్స అందించడంతో పాటు టీకాలు, కుటుంబ నియంత్రణ,వైద్య పరమైన కౌన్సిలింగ్ ఇస్తారన్నారు.బస్తీ దవాఖానాల్లో ఒక వైద్యుడు, ఒక నర్స్,ఒక సహాయకుడు అందుబాటులోఉండి.సోమవారం నుండి శనివారం వరకు ప్రతి రోజు ఉదయం 9 గంటల సాయంత్రం 4 గంటల వరకు వైద్యసేవలు అందిస్తారు ఆని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ శ్రీనివాస్, నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, కార్పొరేటర్లు దానగళ్ళ అనితా యాదగిరి, కొత్త చందర్ గౌడ్, కొత్త దుర్గమ్మ, పొద్దుటూరి శోభ రాణి, చీరాల నర్సింహ్మా, బొమ్మక్ సుగుణ బాలయ్య, దొంతర బోయిన మహేశ్వరి కృపా సాగర్, కాటేపల్లి లత రామచంద్రారెడ్డి, కొత్త శ్రీవిద్యా చక్రపాణి గౌడ్, కో ఆప్షన్ సభ్యులు రంగ బ్రహ్మన్న గౌడ్, నాయకులు కొత్త రవి గౌడ్, దానగళ్ళ యాదగిరి, పుల్లకండ్ల జగ్గారెడ్డి, చంటి శ్రీనివాస్, బోడగళ్ళ సదానంద్, ఎం డి అఫ్జల్, గోపు రాము, అరవింద్ గౌడ్, డాక్టర్లు నారాయణరావు, అరవింద్ బాబు, సింధుజ, జ్యోతి నాగమణి, సంధ్య, ప్రేమలత, కాంట్రాక్టర్ గోడిశాల శ్రీనివాస్ గౌడ్, డిఈ శారద, సానిటేషన్ ఇన్స్పెక్టర్ జాన్ పాల్ రెడ్డి, వినోద్, రాజేష్,వార్డు ఆఫీసర్ చర్ల శంకర్, కాలనీ వాసులు ఆంజనేయులు, మల్లేష్, దేవరాజు, భాగవత్, దాస్ తదితరులు పాల్గొన్నారు.




## లబ్ధిదారులకు రెగ్యులరైజేషన్ సర్టిఫికెట్ల పంపిణీ

**ఎల్బీ నగర్ :**

రిజిస్ట్రేషన్లపై ఆంక్షలతో ఇబ్బందిపడుతున్న ఆరు నియోజకవర్గాల్లోని 44 కాలనీలకు విముక్తి కల్పించే ఉద్దేశ్యంతో ఆంక్షలను ఎత్తివేస్తూ జీవో 118 విడుదల చేసింది తెలంగాణ ప్రభుత్వం. ఇందులో భాగంగా ఎల్బీ నగర్ నియోజకవర్గంలోని 4000 మంది లబ్ధిదారులకు రెగ్యులరైజేషన్ సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి KTR ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీలు ఎగ్గే మల్లేషం, బొగ్గారపు దయానంద్, మేయర్ గద్వాల విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జయభేరి సినిమా

# అస్వస్థతతో ఆస్పత్రిలో ఆదా శర్మ

ది కేరళ స్టోరీ మూవీతో ప్రాచుర్యం పొందిన నటి ఆదా శర్మ అస్వస్థతకు లోనవడంతో బుధవారం ఆస్పత్రిలో చేరారు. తన అప్‌కమింగ్ షో కమాండో ప్రమోషన్ ఈవెంట్‌లో పాల్గొనే ముందు ఆమె అనారోగ్యానికి లోనయ్యారు. తీవ్ర డయేరియా, ఫుడ్ అలర్జీతో ఆమె బాధపడుతున్నారని వైద్యులు తెలిపారు. ప్రస్తుతం ఆదా శర్మ వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని, ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని సమాచారం. ప్రమోషన్ ఈవెంట్‌లో పాల్గొనే ముందు ఆమె వాంతులతో బాధపడటంతో ఆస్పత్రిలో చేర్పించారు. కమాండోలో భావనా రెడ్డి పాత్ర పోషించిన ఆదా శర్మ ప్రస్తుతం ఆ షో ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు.



# 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మేన్' నుంచి 'డేంజర్ పిల్ల' లిరికల్ సాంగ్



''అరె బ్లాక్ అండ్ వైట్ సీతాకోక చిలుకవా
చీకట్లో తిరగని తళుకువ
ఒక ముళ్లు కూడా లేనే లేని రోజా పువ్వా
రేర్ పీసే నువ్వా కలలు కనదట..
కన్నెతి కనదట..
కరుకు మగువట హోయ్ నగలు బరువట..
గుణమే నిధి అట.. ఎగిరి పడదట హోయ్
డేంజర్ పిల్లా.. డేంజర్ పిల్లా.. ''

అని మనసుకి నచ్చిన అమ్మాయి గురించి రెచ్చిపోయి పాట పాడేస్తున్నారు మన హీరో నితిన్. ఇంతకీ అంతలా ఆయన మనసుని దోచుకున్న అమ్మాయి ఎవరో తెలుసా!.. శ్రీలీల. ఓ వైపు ప్రేయసి అందాన్ని పొగుడుతూనే డేంజర్ పిల్ల అని కూడా స్వీటుగా తిడుతున్నాడు మరి. అసలు వీరి మధ్య అసలు వ్యవహారం తెలుసుకోవాలంటే 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మేన్' సినిమా చూడాల్సిందేనంటున్నారు డైరెక్టర్ వక్కంతం వంశీ, నిర్మాతలు సుధాకర్ రెడ్డి, నికితా రెడ్డి. టాలెంటెడ్ యాక్టర్ నితిన్, బ్యూటీ డాల్ శ్రీలీల హీరో హీరోయిన్లుగా రూపొందుతోన్న ఔట్ అండ్ ఔట్ ఎంటర్‌టైనర్ 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మేన్'. రైటర్ డైరెక్టర్ వక్కంతం వంశీ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికే 60 శాతానికి పైగా చిత్రీకరణ పూర్తయ్యింది. బుధవారం రోజున ఈ సినిమా నుంచి 'డేంజర్ పిల్ల..' అనే లిరికల్ సాంగ్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఎన్నో బ్లాక్ బస్టర్ సాంగ్స్‌తో తెలుగు ప్రేక్షకులను మైమరపింప చేసిన మ్యూజికల్ జీనియస్ హారిస్ జైరాజ్ మరోసారి తనదైన స్టైల్లో 'డేంజర్ పిల్ల..' సాంగ్‌కు వండర్‌ఫుల్ ఫుట్ ట్యాపింగ్ బీట్‌ను అందించారు. ఈ పాటను కృష్ణకాంత్ రాయగా, అర్మాన్ మాలిక్ ఆలపించారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ అందించారు. నితిన్ ఇప్పటి వరకు చేయనటువంటి పాత్రలో ఆకట్టుకోబోతున్నారని, కచ్చితంగా ఆయన అభిమానులనే కాదు, ప్రేక్షకులను కూడా నితిన్ తన బ్రిలియంట్ పెర్ఫామెన్స్‌తో మెప్పించనున్నారు. క్యారెక్టర్ బేస్డ్ స్క్రిప్ట్‌తో.. కిక్ తర్వాత ఆ రేంజ్ జోన్‌లో తెరకెక్కుతోంది. ఆడియెన్స్‌కి రోలర్ కోస్టర్‌లాంటి ఎక్స్‌పీరియెన్స్‌నిస్తూ నవ్విస్తూనే సర్‌ప్రైజ్‌లతో సినిమా మెప్పించనుంది'' అని డైరెక్టర్ వక్కంతం వంశీ అన్నారు. శ్రేష్ఠ్ మూవీస్, ఆదిత్యమూవీస్ & ఎంటర్ టైన్‌మెంట్స్, రుచిర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్‌పై సుధాకర్ రెడ్డి, నికితా రెడ్డి ఈ మూవీని నిర్మిస్తున్నారు.

# పెళ్లి ప్రచారంపై తరుణ్ క్లారిటీ

టాలీవుడ్ లో బాల నటుడిగా సినీ రంగ ప్రవేశం చేసిన తరుణ్ లవర్ బాయ్ ఇమేజ్ తో తెలుగులో అనేక సినిమాలు చేశారు. తరుణ్ కొన్నాళ్లుగా సినిమాలకు గ్యాప్ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే తరుణ్ అవివాహితుడు కావడంతో ఎప్పటికప్పుడు ఆయన వివాహం త్వరలో జరగబోతుందని వార్తలు తెరమీదకు వస్తూనే ఉంటాయి. ఇప్పుడు కూడా తరుణ్ వివాహం ఫిక్సయింది అంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఈ విషయం మీద ఆయన క్లారిటీ ఇచ్చారు. ఈ ప్రచారం గురించి ఆయన మాట్లాడుతూ... ఈ ప్రచారం నిజం కాదు అని తేల్చి చెప్పారు. నిజంగా తాను ఏదైనా శుభవార్త చెప్పాలనుకుంటే నిరభ్యంతరంగా సోషల్ మీడియా వేదికగా లేదా మీడియా ముఖంగా ఆ విషయం చెబుతానని, తన పెళ్లి విషయంలో ఈ పుకార్లు ఎందుకు పుట్టుకొస్తున్నాయో తెలియడం లేదని అన్నారు.





# తిరగబడరసామీ.. త్వరలో విడుదల

యంగ్ అండ్ ప్రామెసింగ్ హీరో రాజ్ తరుణ్ కథానాయకుడిగా సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఎ ఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'తిరగబడరసామీ'. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్ పై మల్కాపురం శివకుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మాల్వీ మల్హోత్రా, మన్నారా చోప్రా కథానాయికలుగా నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ రామానాయడు స్టూడియోలో జరుగుతోంది. హీరో, హీరోయిన్, రాజా రవీంద్రపై కీలకమైన సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. ఈ షూటింగ్ లో చిత్ర యూనిట్ మీడియాతో సమావేశం అయ్యింది. మీడియా సమావేశంలో హీరో రాజ్ తరుణ్ మాట్లాడుతూ..'తిరగబడరసామీ' మంచి కమర్షియల్ ఎంటర్ టైనర్. రవికుమార్ చౌదరి గారి గత సినిమాల్లానే యాక్షన్ కామెడీ రోమాన్స్ ఎక్కడా తగ్గకుండా వుంటాయి. ఇవాళ రేపటి తో మొత్తం షూటింగ్ పూర్తవుతోంది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడ చివరి దశలో వున్నాయి. అతి త్వరలో సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నెలాఖరున లేదా వచ్చే నెలలో ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం. సినిమాని అందరూ ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారని కోరుకుంటున్నాను. అందరూ థియేటర్ లో సినిమా చూసి ఎంజాయ్ చేయాలి. పైరసీని మాత్రం ప్రోత్సహించవద్దు'' అని కోరారు. దర్శకుడు ఎ ఎస్ రవికుమార్ చౌదరి మాట్లాడుతూ.. మళ్ళీ హిట్టు కొట్టాలని ఘంటాపథంగా నిర్ణయించుకొని, కొంత సమయం తీసుకొని కసితో చేసిన సినిమా తిరగబడరసామీ. నిర్మాత శివకుమార్ గారు నన్ను నమ్మి ఈ ప్రాజెక్ట్ నా చేతిలో పెట్టినందుకు ఆయనకు ధన్యవాదాలు. ఇది నా గత సినిమాలకు తగ్గకుండా వుంటుంది. ఎంటర్ టైన్ మెంట్, యాక్షన్, నా మార్క్ ఎమోషన్ తో పాటు ఇందులో యూత్ ఫుల్ రోమాన్స్ కూడా టచ్ చేశాను. తిరగబడరసామీ యూత్ ఫుల్ ఫ్యామిలీ రొమాంటిక్ ఎంటర్ టైనర్. ఒక పాయింట్ గా చెప్పాలంటే.. ఒక బంధాన్ని నిలుపుకోవడం కోసం భార్య భర్తలు, ప్రేమికులు ఎంతవరకూ వెళ్తారనేది చాలా వినోదాత్మకంగా చూపించాం. చాలా అద్భుతమైన లోకేషన్స్ వుంటాయి. జోహార్ రెడ్డి గారు మంచి విజువల్స్ ఇచ్చారు. జేబీ బ్యూటీ ఫుల్ సాంగ్స్ ఇచ్చారు. క్లైమాక్స్ లో వచ్చే పాట గూస్ బంప్స్ తెప్పిస్తుంది. ఈ సినిమాలో చాలా మంచి తారాగణం వుంది. మకరంద్ దేశ్‌పాండే గారు కీలక పాత్ర చేశారు. దాదాపు పాత్రలన్నీ కీలకంగా వుంటాయి. రాజ్ తరుణ్ కి ఇది చాలా డిఫరెంట్ మూవీ. ఇందులో చాలా సెటిల్డ్ పెర్ఫార్మెన్స్ చేశారు. ఈ సినిమాతో పరిపూర్ణమైన నటుడు అనిపించుకుంటాడు. ఈ సినిమాతో రాజ్ తరుణ్ పరిశ్రమలో మరో యాక్షన్ హీరో అవుతారని ఘంటాపథంగా చెబుతున్నాను. ఇది నా ప్రామిస్. మాల్వి పాత్ర కూడా చాలా ఆసక్తికరంగా వుంటుంది. నటీ నటులకు, సాంకేతిక నిపులందరికీ ధన్యవాదాలు.'' తెలిపారు. నిర్మాత మల్కాపురం శివకుమార్ మాట్లాడుతూ.. దర్శకుడు రవికుమార్ చౌదరి గారు చెప్పిన కథ అద్భుతంగా వుంది. రాజ్ తరుణ్ యాప్ట్ గా వుంటుంది. దాదాపు షూటింగ్ పూర్తయింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా చివరి దశలో వున్నాయి. ఈ సినిమా సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ కి మంచి పేరు తీసుకొస్తుంది. రవికుమార్ చౌదరి గారి గత చిత్రాల్లానే మంచి సినిమాగా నిలుస్తుంది. రాజ్ తరుణ్ గారి సినిమా చూపిస్తా మామ లాంటి విజయవంతమైన చిత్రాల కోవలోకే ఈ సినిమా కూడా చేరుతుంది. మాల్వీ మల్హోత్రా కి ఇది మొదటి సినిమా. చాలా చక్కగా నటించింది. జవహర్ రెడ్డి గారు చాలా బ్యూటీఫుల్ విజువల్స్ ఇచ్చారు. జేబీ మంచి మ్యూజిక్ చేశారు.

ఇందులో మన్నారా చోప్రా, మకరంద్ దేశ్‌పాండే కీలకమైన పాత్రలు పోషించారు. అలాగే నటీనటులందరూ చక్కని అభినయం కనబరిచారు. ఈ సినిమాని ఈ నెలాఖరకు గానీ వచ్చే నెల మొదటి వారంలో గానీ విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం' అన్నారు. మాల్వీ మల్హోత్రా మాట్లాడుతూ.. ఈ అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు కృతజ్ఞతలు. రాజ్ తరుణ్ కి జోడిగా నటించడం ఆనందంగా వుంది. ఇందులో చాలా క్యూట్ రోల్ లో కనిపిస్తా. డీవోపీ చాలా అందంగా చూపించారు. అందరూ కలసి మంచి టీం వర్క్ గా చేశాం. ఈ ప్రెస్ మీట్ లో రాజా రవీందర్, డీఓపీ జవహర్ రెడ్డి, జబర్దస్త్ అప్పారావు, కమెడియన్ బద్రం, డైలాగ్ రైటర్ భాష్యశ్రీ పాల్గొన్నారు. జెబి సంగీతం అందిస్తున్నారు. జవహర్ రెడ్డి కెమెరామెన్ గా పని చేస్తున్నారు. బస్వా పైడిరెడ్డి ఎడిటర్, రవి కుమార్ గుర్రం ఆర్ట్ డైరెక్టర్. భాష్యశ్రీ డైలాగ్స్ అందిస్తున్నారు. తారాగణం: రాజ్ తరుణ్ , మాల్వీ మల్హోత్రా, మన్నారా చోప్రా, మకరంద్ దేశ్‌పాండే, రఘు బాబు, జాన్ విజయ్, అంకిత ఠాకూర్, పృధ్వి, ప్రగతి, రాజా రవీంద్ర, బిత్తి సత్తి

# డియర్ షూటింగ్ పూర్తి

జివి ప్రకాష్ కుమార్ఐశ్వర్య రాజేష్ ప్రధాన పాత్రలలో ఆనంద్ రవి చంద్రన్ దర్శకత్వం వహిస్తున్న "డియర్" చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుంది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా పూర్తవుతున్నాయి. 'మ్యూజికల్ కింగ్' జి.వి. ప్రకాష్ కుమార్, అద్భుతమైన నటి ఐశ్వర్య రాజేష్ తొలిసారి కలసి నటించడం. నట్ మెగ్ ప్రొడక్షన్స్ పతాకంపై వరుణ్ తిరిపురేణి, అభిషేక్ రామ్ శెట్టి, పృథ్వీరాజ్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి విమర్శకుల ప్రశంసలు అందుకున్న 'సేతుమ్ ఆయిరమ్ పొన్'ఫేం ఆనంద్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. అద్భుతమైన స్క్రిప్ట్‌ను రూపొందించడంలో ఆనంద్ రవిచంద్రన్ దర్శకత్వ ప్రావీణ్యం, మంచి ఎగ్జిక్యూషన్ పట్ల నిర్మాతలు సంతోషంగా వున్నారు. జగదీష్ సుందర మూర్తి సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ చిత్రానికి జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం సమకూరుస్తున్నారు. రుకేశ్ ఎడిటింగ్‌ను, ప్రగదీశ్వరన్ ఆర్ట్‌వర్క్‌ను, అనూష మీనాక్షి కాస్ట్యూమ్ డిజైన్‌ను పర్యవేక్షిస్తున్నారు. 'రాప్' ఐకాన్ అరివు ఈ చిత్రంలో ఒక పాటను స్వయంగా రాసి, పాడారు. బాలీవుడ్ నాకు పొరుగు ఇల్లు లాంటిది. అందుకే కొంతకాలం అటువైపు వెళ్లి వచ్చా. ఇండస్ట్రీలో డిమాండ్ అండ్ సప్లై గురించి మీకు తెలుసు. నా కోసం విపరీతంగా ఆఫర్స్ వస్తున్నాయి నేను చేయడం లేదని చెప్పడం అబద్ధమే అవుతుంది. కానీ కొన్ని క్యారెక్టర్స్ నాకు నచ్చక వదిలేస్తున్నవీ ఉన్నాయి. ఓటీటీలో స్టార్ డమ్ ను కౌంట్ చేయలేము అనడం సరికాదు. సినిమా ఎంత సక్సెస్ అయ్యింది అనేందుకు థియేటర్ లో మనకు కలెక్షన్స్ లెక్కిస్తాం. కానీ ఓటీటీలో ఎంతమంది చూశారు అనేది కొలమానం. కథను సినిమాలో కంటే విస్తృతంగా చెప్పేందుకు వెబ్ సిరీస్ బాగా ఉపయోగపడుతుంది. వెబ్ సిరీస్ లో కొత్త వాళ్లకూ ఆదరణ దక్కుతుంది. వాళ్లనూ రిసీవ్ చేసుకుంటారు. కానీ థియేటర్ లో స్టార్స్ సినిమాలకు మాత్రమే బయ్యర్స్ ఉంటారు. ఇది ఓటీటీకున్న అడ్వాంటేజ్. నేను జేడీ చక్రవర్తి కాకుండా కొత్త నటుడైనా దయాలో చూస్తారు.



# దయా.. వెబ్ సిరీస్ హీరో జేడీ

జేడీ చక్రవర్తి, ఈషా రెబ్బా, నంబీషన్ రమ్య, కమల్ కామరాజ్ తదితరులు ముఖ్య పాత్రలో నటించిన 'దయా' వెబ్ సిరీస్ ఈ నెల 4న డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది. శ్రీకాంత్ మొహతా, మహేంద్ర సోని నిర్మిస్తున్న ఈ వెబ్ సిరీస్‌ను దర్శకుడు పవన్ సాధినేని తెరకెక్కించారు. ఈ వెబ్ సిరీస్ లో నటించిన ఎక్స్‌పీరియన్స్ షేర్ చేసుకున్నారు జేడీ చక్రవర్తి. కంటెంట్ ఈజ్ ది ప్రిన్స్, డైరెక్టర్ ఈజ్ కింగ్ అని నమ్మే నటుడిని నేను. దయా అనే కథను దర్శకుడు పవన్ సాధినేని చెప్పిన విధానం ఆకట్టుకుంది. అందుకే ఈ వెబ్ సిరీస్ లో నటించేందుకు అంగీకరించాను. కథ మనకున్న స్థలం లాంటిదైతే..అందులో అందమైన ఇల్లు కట్టడం డైరెక్షన్ లాంటిది. సినిమా అనే సౌధాన్ని అందంగా నిర్మించడం దర్శకుడి ప్రతిభ మీద ఆధారపడి ఉంటుంది. హాట్ స్టార్ నుంచి దయా వెబ్ సిరీస్ కోసం నన్ను తరుచూ సంప్రదించారు. నేను సిరీస్ చేసే మూడ్ లో లేననుకుంటా...డెసిషన్ చెప్పడం పోస్ట్ పోన్ చేస్తూ వచ్చా. వాళ్లు మాత్రం వదలలేదు. సినాప్సిస్ వినండి అని స్క్రిప్ట్ పంపారు. ఆ తర్వాత డైరెక్టర్ పవన్ సాధినేని ఫోన్ లో పది నిమిషాలు కథ వినిపించాడు. పర్సనల్ గా వచ్చి ఫుల్ స్క్రిప్ట్ చెప్తా అని వచ్చాడు. నేను స్టోరీ వినకుండానే దయా వెబ్ సిరీస్ చేస్తున్నా అని చెప్పా. ఎందుకంటే నాకు గతంలో ఆర్జీవీ చెప్పిన మాటలు గుర్తుకువచ్చాయి. ఏ దర్శకుడైనా పది నిమిషాల్లో కథ చెప్పగలిగితే అతనికి ఆ స్క్రిప్ట్ మీద కమాండ్ ఉన్నట్లు అని ఆర్జీవీ అనేవారు. పవన్ ఫోన్ లో 10 మినిట్స్ స్టోరీ చెప్పినప్పుడే అతనికి కథ మీద ఉన్న పట్టు తెలిసింది. దాంతో ఫుల్ నెరేషన్ వినకుండానే ఓకే చెప్పాను. దయా వెబ్ సిరీస్ కు దర్శకుడు పవన్ పెద్ద బలం. ఇందులో క్యారెక్టర్స్ ఒక స్ట్రెంత్ అని చెప్పుకోవచ్చు. ప్రతి క్యారెక్టర్ యూనిక్ గా ఉంటుంది. నా మొదటి సినిమా శివతోనే నేను జేడీ అయిపోయా. అలాగే బాహుబలిలో సత్యరాజ్ ను కట్టప్పగానే గుర్తుంచుకుంటాం. ఇలా స్ట్రాంగ్ క్యారెక్టర్స్ ఉన్న వెబ్ సిరీస్ దయా. లొకేషన్స్, క్యారెక్టర్స్, స్క్రిప్ట్ అన్నీ బాగా కుదిరిన సిరీస్ ఇది. దయాలో నేను ఫ్రీజర్ వ్యాన్ డ్రైవర్ ను. చేపలను ఒక ఊరి నుంచి మరో ఊరికి తీసుకెళ్లడం నా పని. దయా వరల్డ్ ను ప్రారంభం నుంచీ 10, 12 నిమిషాల పాటు ఎస్టాబ్లిష్ చేస్తూ వచ్చాడు. ఆ ఫ్రీజర్ వ్యాన్ డ్రైవర్ కు ఒకరోజు అమ్మాయి శవం కనిపిస్తుంది. పోలీసులకు చెప్పేంత ధైర్యం అతనిలో ఉండదు. ఈ భయంలో ఉండగానే ఇంకో శవం దొరుకుతుంది. సాదాసీదా జీవితం గడిపే ఆ డ్రైవర్ జీవితాన్ని ఈ ఘటనలు మలుపుతిప్పుతాయి. ఆ ఎమోషన్స్ అన్నీ దయాలో చూస్తారు.

# మళ్ళీ పెళ్లి విడుదలపై కేసు కొట్టివేత

ప్రముఖ నటుడు డాక్టర్ వికె నరేష్ మాజీ భార్య రమ్య రఘుపతి మళ్ళీ పెళ్లి (తెలుగు), మట్టే మదువే (కన్నడ) చిత్రాన్ని థియేటర్లు, OTT ప్లాట్‌ఫారమ్‌లలో విడుదల చేయడాన్ని నిలిపివేయాలని కోరుతూ బెంగుళూరులోని సిటీ సివిల్ కోర్టులో ఇంజక్షన్ దావా వేశారు. ఇరుపక్షాల వాదనలను విన్న న్యాయస్థానం, రమ్య రఘుపతి దాఖలు చేసిన వ్యాజ్యాన్ని మెరిట్‌లు లేని కారణంగా కొట్టివేస్తూ 2023 ఆగస్టు 1న తీర్పును వెలువరించింది. సినిమాల విడుదలకు వ్యతిరేకంగా రమ్యరఘుపతి కేసు దాఖలు చేసిన కారణాలను న్యాయస్థానం సమర్థించలేనిదని, న్యాయపరంగా నిలకడగా లేదని కోర్టు పేర్కొంది. బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఆఫ్ ఇండియా సర్టిఫికేట్ ఇచ్చినట్లుగా ఈ సినిమా కంటెంట్ పూర్తిగా కల్పితమని కోర్టు నిర్ధారించింది. సెన్సార్ బోర్డ్ సినిమా కల్పితమని సర్టిఫై చేసిన తర్వాత సినిమా విడుదలను ప్రైవేట్ వ్యక్తి అడ్డుకునే ప్రసక్తే లేదని కోర్టు పేర్కొంది.తెలుగు, కన్నడ భాషలలో సినిమా సక్సెస్ ఫుల్ గా థియేటర్లలో విడుదలైయింది. ఈ తీర్పు ప్రకారం అన్ని OTT ప్లాట్‌ఫారమ్‌లు, శాటిలైట్‌ల ద్వారా ఈ సినిమాని నిర్మాతలు స్వేచ్ఛగా ప్రసారం చేయవచ్చు.మరో కేసులో నరేష్, కుటుంబ సభ్యులు, రమ్య రఘుపతి ని నరేష్ నానక్‌రామ్‌గూడ ఇంట్లోకి ప్రవేశాన్ని నిషేధిస్తూ వేసిన ఇంజక్షన్ దావాను కోర్టు స్వీకరించింది. రమ్య రఘుపతి, నరేష్ పై గృహ హింస కేసు, నరేష్, పవిత్ర లోకేష్ పై ఇతర కేసు వేసిన విషయం తెలిసిందే. దీని తర్వాత నరేష్, ఆయన కుటుంబ సభ్యులు ..రమ్య రఘుపతి పై గృహ నిషేధం కేసు పెట్టడం జరిగింది. కేసును క్షుణ్ణంగా పరిశీలించిన కోర్టు నరేష్ ఇంట్లోకి రాకుండా నిషేధం విధిస్తూ రమ్యకు ఆదేశాలు జారీ చేసింది. నరేష్, అతని కుటుంబం అందించిన సాక్ష్యాల ప్రకారం, రమ్య రఘుపతి అక్కడ నివాసం లేదు. ప్రాపర్టీని వ్యాపార ప్రయోజనాల కోసం ఉపయోగిస్తుంది. రమ్య కోసం వస్తున్న గుర్తు తెలియని వ్యక్తుల వలన అక్కడ నివసించే సీనియర్ సిటిజన్స్, నరేష్ అసౌకర్యంతో పాటు అందోళనకు గురి అవుతున్నారని కూడా కోర్టు పేర్కొంది. ఇటీవలే పవర్ టీవీ అనే కన్నడ ఛానల్ చేత ఇల్లీగల్ గా నరేష్ ఇంటి మీద, పవిత్ర మీద స్టింగ్ ఆపరేషన్ లు జరిపిన విషయం అందరికి తెలిసిందే. నరేష్, రమ్య రఘుపతి 6 సంవత్సరాలు కలిసి జీవించడం లేదని కోర్టు నిర్ధారించింది. కోర్టు ఇచ్చిన తీర్పు నరేష్, రమ్యల విడాకులకు మార్గం సుగమం చేసింది. సుప్రీంకోర్టు నిబంధన ప్రకారం భార్య భర్తలు 2 లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాలు కలిసి ఉండకపోతే వివాహం రద్దు చేయబడుతుంది. రమ్య రఘుపతి పై సైబర్ మాల్వేర్, సైబర్ ఎటాక్ కు సంబంధించి సైబర్ కోర్టు, సైబర్ సెల్‌లో సైబర్ క్రైమ్ కేసు పెండింగ్‌లో ఉంది.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com